క్లుప్తంగా

అనిశ్రితరెడ్డికి నాట్యరవళి అవార్డు



హన్మకొండ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి గూడెంలో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో 30వ జాతీయస్థాయి ఉగాది ఆహ్వాన నాటిక పోటీలు, నృత్యోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులు పలువురు కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఉగాది విశిష్ట సేవా పురస్కారాలు, అవార్డులు అందజేసి సత్కరించారు. శాస్త్రీయ నృత్యంలో హనుమకొండకు చెందిన కుందూరు అనిశ్రితరెడ్డిని ఎంపిక చేసి నాట్యరవళి అవార్డు అందజేసి అభినందించారు.

జాతీయ పోటీల్లో రాణించాలి



వరంగల్: ఈనెల 27నుంచి 31వ తేదీ వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరగనున్న 37వ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో రాణించి తెలంగాణకు పేరు తేవాలని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీబారాణి సూచించారు. పైడిపల్లిలోని జై జవాన్ జై కిసాన్ స్పోర్ట్స్ క్లబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను గురువారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్‌కుమార్, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ శ్రీనివాస్, జన్ను కుమార్, సతీష్, సంపత్, కిషన్, శ్రీరాములు, బొల్లం విజయ్, హెచ్‌ఎం జలజ పాల్గొన్నారు.

భూక్య విజయకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని సోషియాలజీ విభాగం పరిశోధకురాలు భూక్య విజయకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. అఫిర్మేటివ్ యాక్షన్ ఆఫ్ గవర్నమెంట్ అండ్ స్టాటస్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి విజయకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.స్వర్ణలత పర్యవేక్షణలో విజయ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ఓయూ నుంచి సుభాష్‌కు..



కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోషల్ వర్క్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న కె.సుభాష్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ది రోల్ ఆఫ్ ఇందిరా క్రాంతి పథకం ఇన్ ది డెవలప్‌మెంట్ ఆఫ్ క్వాలిటీ లైఫ్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజెబిలిటీ ఏ కేస్ స్టడీ అనే అంశంపై వరంగల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ అన్నా ఆనంద్‌రాజ్ పర్యవేక్షణలో సుభాస్ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈమేరకు ఆయనకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది.

కుట్టు మిషన్ల పంపిణీ



రామన్నపేట: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నలుగురు మహిళలకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి మధు ఆధ్వర్యంలో గురువారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సుందర సత్సంగ్ కృష్ణ మందిరంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్సంగ్ నిర్వాహకులు డాక్టర్ నాగబండి నర్సింహరావు, బాబురావు, జాతీయ కార్యవర్గ సభ్యులు గట్టు మహేష్‌బాబు, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త నూపునూరి వీరన్న, ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి సురేష్, కోశాధికారి ఎలగందుల రాజేందర్, పిన్న శివకుమార్, బొడ్ల రవీందర్, వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేత



హన్మకొండ అర్బన్: బాలసముద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల ఆనంద నిలయంలో పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితారెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం విద్యకు ఎప్పుడూ ఆటంకం కావద్దని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని ప్రణాళికబద్ధంగా చదువుకుంటే ప్రయోజకులవుతారని వివరించారు. చదువుతో పాటు మంచి నడవడిక కూడా చాలా ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సుజాత పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం



వరంగల్ చౌరస్తా: మాట్లాడుతున్న రవి



ఖిలా వరంగల్: నివాళులర్పిస్తున్న కోటేశ్వర్‌రావు, జీవన్‌గౌడ్, తదితరులు



కేయూలో..



కాశిబుగ్గలో..



వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో కాగడాల ప్రదర్శన

- ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి
- నగర వ్యాప్తంగా భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురులకు ఘన నివాళి

వరంగల్ చౌరస్తా: మతోన్మాదానికి ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడడమే తమ ధ్యేయమని ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, 'హెచ్చరిల్లిపోతున్న మతోన్మాదం, ఫాసిజం – ప్రజాస్వామ్య పరిరక్షణ' అనే అంశంపై సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మతం, ధర్మం ముసుగులో దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కేంద్రం ధారపోస్తోందని ఆరోపించారు. సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ జిల్లా కమిటీ సభ్యులు ఎం డి.ఇస్మాయిల్, కౌట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, గుగులోత్ అరుణ్ కుమార్, జన్ను రమేష్, సుల్తాన్, సారయ్య పాల్గొన్నారు.

ఖిలా వరంగల్‌లో..

ఖిలా వరంగల్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వ హిందూ బ్రాహ్మణీయ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు నున్నా అప్పారావు, బండి కోటేశ్వర్‌రావు, పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ తీగల జీవన్‌గౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్ – ఖమ్మం జాతీయపై గవిచర్ల క్రాస్‌రోడ్డు, ఖిలా వరంగల్ పడమరకోటలోని అమరవీరుల స్థూపం వద్ద పీడీఎస్‌యూ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో వేర్వేరుగా భగత్‌సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అప్పారావు, కోటేశ్వర్‌రావు, జీవన్‌గౌడ్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుల ఆశయాలను నేటితరం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో మైదం సంజీవ, బాలరాజు, బి.నరసింహరావు, ఎర్ర జయబాబు, సాంబయ్య, భాషా, పాక అశోక్, జన్నారం, రాజేందర్, చందర్, టీఫీటీఎఫ్ నాయకులు రమేష్, విజయపాల్, యుగందర్, ఐలయ్య, రవీందర్, పాణి పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీలో..

కేయూ క్యాంపస్: మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహరావు సూచించారు. కాకతీయ యూనివర్సిటీలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కామన్ మెస్ ఎదుట భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మతోన్మాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా నేటి విద్యార్థి, యువత పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు శ్రీకాంత్, ప్రవీణ్, అజిత్, యాదగిరి, పవన్, భరత్, చంద్ర, గణేష్, నవీన్, పవన్‌కల్యాణ్, రమేష్, రాకేష్ పాల్గొన్నారు.

కేడీసీలో రక్తదాన శిబిరం

విద్యారణ్యపురి: అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నిఖిల్, రాష్ట్ర కార్యసమితి సభ్యులు కుంట హర్షవర్ధన్, మహా నగర కార్యదర్శి సుజిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమిత, అరుణ్, విభాగ్ టెక్నికల్ కన్వీనర్ మారోజ్ యశ్వంత్, బాధ్యులు మనోజ్, లావణ్య, ఝాన్సీ, శ్రవణ్‌కుమార్, రాజ్‌కుమార్, ఆశిష్, సాకేత్ రోహిత్, దయాకర్, హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి

కాశిబుగ్గ: భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ సూచించారు. భగత్‌సింగ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూచన రవిందర్, సందెల లాజర్, ఎండి.గౌస్, రామ్మూర్తి, రంజిత్, భద్రయ్య, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాగడాల ప్రదర్శన

వరంగల్ చౌరస్తా: వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ఏఐటీయూసీ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు గురువారం సాయంత్రం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లాదెళ్ల శరత్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ సుధీర్, నాయకులు పరికిరాల రమేష్ జన్ను శంకర్, ఎండి.యాకుబ్, అనిల్, చిన్నపైడి, హరిబాబు, నరేష్, సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి.. పేదింటి ఆడబిడ్డలకు వరం



చెక్కులు అందజేస్తున్న చీఫ్ విప్, తదితరులు

రామన్నపేట: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటివని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. నగరంలోని పోతననగర్ రోడ్డులోని మణిద్వీప గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన 11, 29వ డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణితో కలిసి చీఫ్‌విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలరోజుల్లో పనులు పూర్తిచేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: మన ఊరు – మన బడి పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, హసన్‌పర్తి, పర్వతగిరి, హనుమకొండ, వరంగల్, ఖిలా వరంగల్, ఐనవోలు మండలాలకు చెందిన విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో హనుమకొండలోని తన స్వగృహంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు – మన బడి కార్యక్రమం కింద నియోజకవర్గంలో ఎంపికైన 72 పాఠశాలలకు సంబంధించిన పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో డీఈఈ రవీందర్, మన బడి – మన బాధ్యత నియోజకవర్గ కన్వీనర్ దోమ కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మడికొండ: మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంపై జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను హనుమకొండ ప్రశాంతనగర్‌లోని తన నివాసంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం ఆవిష్కరించారు. కాగా, 30వ తేదీన నిర్వహించనున్న స్వామివారి కల్యాణానికి రావాలని ఎమ్మెల్యే రమేష్‌ను ఆలయ ఈఓ, చైర్మన్లు, తదితరులు ఆహ్వానించారు.

ఒంటరి మహిళకు 'సఖి' ఆశ్రయం



మహిళను చేరదీసిన సఖి సెంటర్ సిబ్బంది

దేశాయిపేట: దేశాయిపేట డౌన్‌లోని ఒక ఇంటి ఎదుట నాలుగు రోజులుగా నిస్సహాయ స్థితిలో ఒక మహిళ ఉందని డాక్టర్స్‌కాలనీ –2 నుంచి వచ్చిన ఫోన్‌కాల్‌కు వరంగల్ సెంటర్ సఖి సెంటర్ కోఆర్డినేటర్లు స్పందించారు. ఈమేరకు సదరు మహిళలకు గురువారం ఆశ్రయం కల్పించారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్స్ కాలనీ నుంచి 181 నంబర్‌కు కాల్ కాగా, అక్కడి వెళ్లి షెడ్డు కింద ఉన్న గుర్తు తెలియని మహిళ (50) వివరాలను సిబ్బంది శ్రీలత, సుధ సేకరించారు. దేశాయిపేట ప్రాంతానికి చెందిన తనను అన్న వదినలు ఇంటిలో నుంచి గెంటేసారని మహిళ చెప్పింది. ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించి సఖి సెంటర్‌లో ఆశ్రయం కల్పించి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించారు. కుటుంబ సభ్యులను పిలిచి సమస్యను పరిష్కరిస్తామని మహిళకు హామీ ఇచ్చినట్లు సఖి ఏఓ శ్రీలత తెలిపారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి



అభ్యర్థులతో కలెక్టర్ సిక్తా పట్నాయక్, తదితరులు

మడికొండ: ఉద్యోగం పొందిన విద్యార్థులు ఇక్కడితో సంతృప్తి చెందకుండా ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. కాజీపేట మండలం మడికొండ శివారులోని దుర్గాబాయి మహిళా శిశు వికాసం కేంద్రంలో సెక్యూరిటీ సూపర్‌వైజర్ శిక్షణ పూర్తిచేసుకున్న 21 మందికి నియామక పత్రాలను కలెక్టర్ గురువారం అందజేశారు. అనంతరం, ఎంపీహెచ్ డబ్ల్యూ శిక్షణ పొందిన 25 మందికి కిట్లు పంపిణీ చేశారు. ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, నాయకులు వినోద్, కరుణాకర్, శ్రీకాంత్, గాండ్ల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ఖిలా వరంగల్: ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

ఖిలా వరంగల్: గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాలతో కూడిన మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, సీడీపీఓ విశ్వజ తెలిపారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వరంగల్ 33వ డివిజన్ పెరకవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ విశ్వజ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్ బత్తిని రమాదేవి నేతృత్వంలో చిరుధాన్యాలు, పోషకాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం అందిస్తే చిన్నారులు త్వరగా ఎదుగుతారని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రమాదేవి, బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రామానుజం, సాంబమూర్తి, యాదగిరి, సదయ్య, తిరుపతి, భాగ్యలక్ష్మి, భవాని, శారద, సుజాత, సుకన్య, జ్యోతి, ఉపేంద్ర, మణేమ్మ పాల్గొన్నారు.

మడికొండలో..

మడికొండ: మడికొండలోని అంగన్‌వాడీ – 6వ సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 3వ రోజు చిరు ధాన్యాలతో వంటల పోటీలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రాజమణి, మంజుల పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



సంధ్యారాణికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అదనపు కలెక్టర్ సంధ్యారాణిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. చేతికి వచ్చే సమయానికే అకాల వర్షంతో పంట ఉత్పత్తులు నేలపాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో నష్టపోయిన ప్రతీరైతును సర్కారు ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పుల్యాల రవీందర్‌రెడ్డి, నాయకులు మునికంటి రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాజమౌళి, వెంకటేశ్వర్లు, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



పెద్దమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు

హన్మకొండ కల్చరల్: రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో నిర్వహిస్తున్న సీతారామచంద్ర స్వామి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం ప్రత్యేక పూజలు, మహా సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సుప్రభాతసేవ, రుద్రేశ్వరస్వామికి అభిషేకాలు, అర్చనలు చేశారు. హనుమాన్ లక్ష్మణ సమేత సీతారాములకు విశ్వక్సేన పూజ, సూక్తవిధానంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. యాగశాలలో మహా సుదర్శన హోమం నిర్వహించారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్ తూర్పుకోటలో పెద్దమ్మతల్లికి గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ పూజారి హంస వెంకన్న, స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు కోళ్లు, మేకలు, పొటేళ్లను పెద్దమ్మ తల్లికి బలిచ్చారు. పూజలో బోగి సురేష్, బిల్లా కవిత, శ్రీకాంత్, గొలుగొడ్డు శ్రీనివాస్, రజిత, అర్షం రాంబాబు, చందర్, ఉమేష్, వాసు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

యూనిఫాం, పరికరాలు ఇప్పించండి

వరంగల్ అర్బన్: బల్దియాలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, జవాన్లకు యూనిఫాం, పరికరాలు పంపిణీ చేయాలని టీఆర్‌ఎస్‌కేవీ యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు డిప్యూటీ కమిషనర్ అనిసుర్ రషీద్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. మూడేళ్ల క్రితం అందజేసిన యూనిఫాంలు చిరిగిపోయాయని, పరికరాలైన పారలు, చీపుర్లు ఇతర సామగ్రి పాడైపోయాయని పేర్కొన్నారు. మృతి చెందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, నాయకులు కుమారస్వామి, సలెమాన్, అనిల్ తదితరులు ఉన్నారు.

సీతారామచంద్రుల ఊరేగింపు ప్రారంభం

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే దేవాలయ సముదాయంలో గురువారం రాత్రి సీతారామ కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సీతారామ చంద్రస్వామి ఊరేగింపును ప్రారంభించారు. ఆలయ కమిటీ సెక్రటరీ భాస్కర్ మాట్లాడుతూ కాజీపేట రైల్వే దేవాయ సముదాయంలో 87వ సీతారామ కల్యాణ మహోత్సవం సందర్భంగా రథయాత్రను ప్రారంభించినట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీన సీతారామ కల్యాణం, 31న మహా అన్నదానం నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కార్య నిర్వాహణ అధ్యక్షులు పి.పరశురాములు, వీవీఎస్.రాజు, సహాయ కార్యదర్శులు సీహెచ్.శంకర్, కోశాధికారి భాస్కర్, సహాయ కోశాధికారి భాస్కర్, సలహాదారులు పీఎస్ఎన్.మూర్తి, సత్యప్రకాష్, మల్లికార్జున్, జనార్దన్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఐలో చేరిక

న్యూశాయంపేట: హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌కు చెందిన పలువురు గ్రామస్తులు గురువారం సీపీఐలో చేరారు. ఈమేరకు వారికి హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు ఆహ్వానించారు. ఎం.లింగారెడ్డి, కర్రె భిక్షపతి, సదాలక్ష్మి, సాంబయ్య, శ్యాంసుందర్ రెడ్డి, ప్రభాకర్, వేణు, యూసుఫ్, రాకేష్, రవీందర్, మదన పాల్గొన్నారు.

డే కేర్ సంస్థల ఏర్పాటుకు కృషి

నయీంనగర్: వయోవృద్ధుల సంక్షేమ సంస్థకు అందించాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డే కేర్‌లాంటి సంస్థల ఏర్పాటుకు కృషి చేస్తానని 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ అన్నారు. గోపాలపురంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి విద్యారణ్యపురి సంస్థల ఆధ్వర్యంలో కార్పొరేటర్ సోదా కిరణ్‌తో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో నరసయ్య, తేరాల యుగంధర్, హనుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, పరికిపండ్ల వేణు, మలహాల్‌రావు, సాంబయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

హసన్‌పర్తి: వచ్చే నెల 5వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను హసన్‌పర్తి మండల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఉపాధి హామీచట్టం బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని, కూలీలకు రెండువందల రోజుల పని కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పుల్ల అశోక్, పోతరాజు కరుణ, అనిఫా, అజిమా, వెంకన్న, సమ్మయ్య, రాజు, మౌనిక, లత, సతీష్ పాల్గొన్నారు.

న్యూశాయంపేట: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యవసాయ కూలీల ఉపాధి దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ యాత్ర పిలుపులో భాగంగా వచ్చే నెల 5న జరగనున్న చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను సుందరయ్య భవన్ హనుమకొండలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య, నాయకులు బండి పర్వతాలు, సాంబరాజు, రాజన్న, సర్కార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

మామునూరు: వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వరంగల్ 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. వరంగల్ 17వ డివిజన్‌లోని స్తంభంపెల్లి, వసంతాపురం, గాడిపెల్లి, దూపకుంట గ్రామాల్లో వ్యవసాయాధికారి విజ్ఞాన్, ఏఈఓలు సత్యప్రకాశ్, చంద్రకాంత్, ఏఎంసీ డైరెక్టర్ తుమ్మ రవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, రైతుబంధు సమితి అధ్యక్షుడు కత్తెరపెల్లి దామోదర్‌తో కలిసి ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈనెల 30వ తేదీ వరకు వ్యవసాయాధికారులు పంట వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోచన స్వామి, బెంబిరి బాబురావు, రాజీవ్‌గాంధీ, సుధాకర్, శంకర్‌రావు, వీరారెడ్డి, యూత్ అధ్యక్షుడు సోల్తి నరేందర్, టోనీ, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూములను రక్షించాలి

హసన్‌పర్తి: కబ్జాకు గురవుతున్న సర్కారు భూములను పరిరక్షించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా కోరారు. ఈమేరకు కబ్జాకు గురైన భీమారం శివారులోని సర్వే నంబర్ 107/1లోని భూమిని పార్టీ నాయకులతో కలిసి గురువారం సందర్శించారు. భూముల పరిరక్షణకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, పోలు, దేవదాస్, లక్ష్మి, ఉమ, శాంత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరికి కంటి పరీక్షలు

హసన్‌పర్తి: అర్హులైన ప్రతీఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ కేతపాక సునీత తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బైరాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గురువారం ప్రారంభించి ఆమె మాట్లాడారు. స్థానిక సర్పంచ్ సాంబారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రేనుకుంట్ల సునీత, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రజనీకుమార్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కేయూ ఇన్‌చార్జ్ జట్టి రాజేందర్, ఉపసర్పంచ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా తిరుపతి

హసన్‌పర్తి: భారతీయ జనతా యువమోర్చా హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధిగా 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన మారం తిరుపతి నియమితులయ్యారు. ఈమేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

కాశిబుగ్గ: ఫుట్‌బోర్డుపై ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద జారిపడి వ్యక్తి మృతిచెందిన ఘటన బుధవారం రాత్రి వరంగల్ జీఆర్పీ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జీఆర్పీ సీఐ నరేష్ కథనం ప్రకారం ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు మండలం వేములపాలెం గ్రామానికి చెందిన దిడ్డి వెంకటరమణ (33) మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

వివాహిత అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి దూపకుంట రోడ్డు గిరిప్రసాద్‌నగర్‌కు చెందిన వివాహిత గంధం కవిత (42) కుటుంబ కలహాల కారణంగా బుధవారం ఇంటిలో నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. భర్త గంధం మురళి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు.

పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

హన్మకొండ: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈమేరకు సీపీఎం ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్, నాయకులు తొట్టె మల్లేశం, డి.భానునాయక్, నోముల కిశోర్, అలీ, కుమారస్వామి, రాజేందర్, వెంకట్, కావ్యశ్రీ, శ్వేత, సువర్ణ, ప్రేమలత పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ కారకులను శిక్షించాలి

వరంగల్: టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీకి కారకులైన ప్రతీఒక్కరిని శిక్షించి నిరుద్యోగులు, క్వాలిఫై అయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ జంక్షన్‌లో గురువారం ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సాగర్, నలిగంటి రత్నమాల, ఎండి.బషీర్, యాదగిరి, ఓదెలు, చందు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

కాశోజీ సెంటర్: టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీలో ప్రభుత్వ హస్తం, మంత్రి కేటీఆర్ పాత్ర ఉందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరికృష్ణ ఆరోపించారు. ఈమేరకు కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని, పరీక్షలకు సిద్ధం అయిన విద్యార్థులకు పరిహారం అందజేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళ చేయాలని సూచించారు. 25న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.